స్కెచ్

# మిట్టపల్లాలు

ఏ. నరసింహం

వాన జోరుగా కురుస్తున్నది. యింకా అయిదుగంటలు దాటకపోయినా ముసురుకున్న మబ్బులవల్ల బాగా చీకటి పడినట్లుగా అనిపిస్తోంది. ప్లాట్‌ఫారంమీద జనం ఎవరూ లేరు. రైల్వేకూలీలు వోమూలచేరి బీడీలు కాలుస్తో కబుర్లు చెప్పుకుంటున్నారు. వెయిటింగ్ రూములో పేపరు చదువుతూ కూర్చున్నాను నేను. నా ఎదురుగావున్న కుర్చీల్లో వో వ్యాపారస్థుడు, అతని కుటుంబం వున్నారు. పక్కగా నాలుగైదు ట్రంకు పెట్టెలు, రెండు బెడ్డింగులు, మరచెంబు, ఫ్లాస్కు వగైరా సామానంతా అందంగా సర్దిబడివుంది. పదేళ్ళవయసులో వున్న వో కుర్రాడు బొమ్మలపుస్తకం తిరగేస్తున్నాడు

పేపరు చదవడం విసుగెత్తి మడిచి సూట్‌కేస్‌లో వుంచాను యింకా టైము అయిదున్నరనా అవలేదు రైలు రావడానికి యింకా ఓ పావుగంట ఆలస్యముంది. ఈ ముసురువల్ల మరికొంచెం ఆలస్యమవుతుందేమో!

'పాలీష్...సార్. బూట్ పాలీష్...' అంతలో వో కుర్రాడు భుజాన వేళ్ళాడుతున్న వో సంచీతో వెయిటింగ్ రూమ్‌లోకి ప్రవేశించాడు. అతనివేపు చూశాను. అతనుమాత్రం నన్ను గమనించినట్లులేదు. పది సంవత్సరాలు దాటి వుండదు ఆ కుర్రాడి వయస్సు. బట్టలు పూర్తిగా తడిసిపోయాయి. ఎక్కడినుంచో పరిగెత్తుకుని వొచ్చినట్లున్నాడు. కళ్లల్లో అలసట కనిపిస్తోంది. వాణ్ణి చూడగానే ఫస్టు ఫారం చదువుతోన్న మా అబ్బాయి రఘు జ్ఞాపకానికి వొచ్చాడు.

'బాబూ పాలీషు చేయమంటారా?' అని అడిగాడు ఆ కుర్రాడు నా ఎదురుగా కూర్చున్న వ్యాపారస్థుణ్ని. 'యిప్పుడేం పాలీషోయ్, యింత వర్షంలో-' ఆ వ్యాపారస్థుడి పెదవులమీద నవ్వు వికృతమనిపించింది నాకు. వర్షానికీ- పాలీషుకీ ఏమిటి సంబంధం? పైగా అతని మాటల్లోని నిర్లక్ష్యం- హేళన స్ఫురించాయి నా మనసుకి. బహుశా యిల్లాంటి వ్యక్తుల్ని ఎందరినో చూస్తూ వుండటంవలన ఆ కుర్రాడి మనసు గాయపడక పోవచ్చును. కాని పైనుంచి చూస్తోన్న నాకు మాత్రం బాధనిపించింది.

'సరే. ఈ ఆంబాసిడర్ బూట్లకి ఎంతవ్వమన్నావు?-' తిరిగి అతనే అడిగాడు మళ్ళీ. ఝట గాలి రొదచేస్తోంది. ఆకాశాన్ని చీల్చుకుని వో మెరుపు మెరిసింది. బూట్ పాలీషు కుర్రాడి కళ్ళల్లో ఆశ వెలిగింది.

'పన్నెండు పైసలిప్పించండి బాబూ జాగ్రత్తగా చేస్తాను' అన్నాడు వ్యాపారస్థుడు మాట్లాడలేదు. అతనికేసి దీనంగా చూస్తో నిలబడి పోయాడు కుర్రాడు

'ఏమిటండీ ఈ ముసురులో పాలీషు చేయించుకోకపోతేనేం? వీళ్లవాళ్లకి పంపించండి-' భార్య గావును. అతన్ని మందలించింది సున్నితంగా.

'పోరో పో, యిప్పుడేం అక్కర్లే-' అన్నాడతను నిర్లక్ష్యంగా పేపరులోకి చూస్తూ.

'పోనీ పదిపైసలివ్వండి సార్'

'అరె, పొమ్మంటే నీక్కాదూ, చెప్పేది.' అంటూ గదిమాడు ఆ వ్యాపారస్థుడు.

ఆ కుర్రాడు అట్లా దిక్కులు చూస్తూ నిలబడిపోయాడు. చలివేస్తోన్నది గావును! కొంచెంగా వొణుకుతున్నాడు.

'సుబ్బులూ బాబుకి స్వెట్టరు తొడుగు మళ్ళీ ఏ జలుబన్నా చేస్తుంది. తరవాత-' అని అతను చెప్పడంతో అతని భార్య ట్రంకులోంచి స్వెట్టరుతీసి బొమ్మలపుస్తకం తిరగేస్తున్న ఆ కుర్రాడి దగ్గరకి వెళ్ళింది. ససేమిరా ఆ రంగుస్వెట్టరు తొడగవద్దనీ, మరోరంగు స్వెట్టరు తొడగమనీ ఆ కుర్రాడు మారాం చేస్తున్నాడు. ఆమె బతిమలాడుతోంది. చలితో వొణుకుతున్నాడు బూట్ పాలీషు కుర్రాడు. నాకు ఎందుకో ఆ కుర్రాడిమీద జాలి వేసింది. వ్యాపారస్థుని కొడుకూ, ఈ కుర్రాడూ యించుమించు వొక వయసులో వున్నవాళ్ళే. వెచ్చని దుస్తుల్లో అతను- మాసిపోయిన బట్టల్లో యితను. ఠీవిగా కుర్చీలో వెనక్కివాలి బొమ్మలపుస్తకాన్ని తిరగేస్తున్నాడు ఆ కుర్రాడు కథలు చదువుతున్నాడు అతనికేం? కలలు కంటాడు తానో రాజకుమారుడైనట్లు- రైలు వొచ్చేదాకా అతని కళ్లముందు పంచకళ్యాణీగుర్రం, మంత్రిసిద్ధుడీ మాయలమరాఠీ కళ్ళముందు మెదులుతో వుంటాయి. ఈ బూట్ పాలీషు కుర్రాడికి కథలంటే ఏమిటో తెలీదు అతనికి బొమ్మల పుస్తకాల్లేవు అతను చలికి వొణుకుతున్నా ఎవరూ అడగరు, ఈ చీకట్లో భయం వేసి అరిస్తే ఎవరూ పలకరు. అతనికి ఆకలి వేసినా ఎవరూ పట్టించుకోరు. ఒకే వయసైనా ఆ యిద్దరిమధ్యా ఎంత అగాధం!

తల వొంచుకుని బూటు పాలీషు కుర్రాడు బైటకి వెళ్ళబోతున్నాడు వర్షం తగ్గే సూచన లేవీ కనిపించడంలేదు. పగపట్టినట్లుగా గాలి వీస్తోంది. నల్లటి చీకటిమబ్బులు ఆకాశంమీద దాడిచేస్తున్నాయి. 'ఏమోయ్ యిల్లారా-' అని పిలిచాను ఆ కుర్రాడు నా దగ్గరికి వొచ్చి 'ఏం బాబూ పాలీషు చెయ్యమంటారా-' అని అడిగాడు. నిజానికి పాలీషు చెయ్యవలసిన అవసరంలేదు నా బూట్లకి. ఎందువల్లనంటే అవికొని రెండురోజులన్నా కాలేదు. అయినా ఆ కుర్రాణ్ని నిరుత్సాహపరచడం యిష్టంలేక బూట్లువిప్పి అతనికిచ్చాను. అతను కూర్చుని ఉత్సాహంగా బ్రష్‌తో బూట్లని శుభ్రపరచడం ప్రారంభించాడు.

'రోజుకేమాత్రం వొస్తుంది ఈ పనిలో' అని అడిగాను.

'ఏది బాబూ యిల్లాంటిరోజుల్లో అసలే రాదు వస్తుందాన్నిందే మామూలు రోజుల్లో అయినా రూపాయకన్న ఎక్కువరాదు—'

'ఎక్కడ నువ్వు వుండేది?—

'యిక్కడికి వో మైలు దూరంలో గుడిశలు వున్నాయి బాబూ అక్కణ్ణించి వొస్తూ వుంటాను—'

'నీకు చదువుకోవాలని లేదుటోయ్'.

'లేకేం బాబూ వొకటో క్లాసువరకూ చదివాను వీధిబడిలో. అమ్మ లేదు చిన్నతనంలోనే పోయింది. అయ్య కూలిపని చేస్తో వుండేవాడు ఆ సంవత్సరం జబ్బుచేసి మంచం ఎక్కడంతోనే ట్లా చదువు మానుకోవలసివొచ్చింది'

ఎంతో బరువు ధ్వనించింది ఆ కంఠస్వరంలో. అతని కళ్ళల్లో నీళ్ళు తిరిగినాయి పాలీషు చెయ్యడం పూర్తయింది.

బూట్లు తొడిగాను. రైల్వేగంట రెండు గణ మోగింది. రైలు వొస్తున్నట్లుంది. పర్సుతీసి వో రూపాయి వాడికిచ్చాను. నా ఉద్దేశ్యం అతని కవగాహన అయినట్లులేదు. 'చిల్లర తెస్తాను బాబూ' అని రూపాయి అందుకుని బైటకి పరుగుతీశాడు ఆ వానలో. ఒద్దని చెబుదామనుకునే వూరుకున్నాను. బహుశా నా చుట్టూ చేరి వాళ్ళు ఏమైనా అనుకుంటారేమో నన్న భయంవలన కావొచ్చు. ఆ తరవాతనా 'వేనిటీ'కి నాకే సిగ్గయింది పోర్టరు వొచ్చి సామానంతా వో కంపార్టుమెంటులో వుంచానని చెప్పాడు. సూట్ కేస కూడా అందుకుని 'పదండి బాబూ ఆలిస్యమౌతున్నది' అన్నాడు. నేను కంపార్టుమెంటులోకి వెళ్ళి కూర్చున్నాను. జనం ఎక్కువగా లేరు ఆ పెట్టెలో వున్న నలుగురు రైనుగురు పాసెంజర్లూ నిద్రావస్థలో వున్నారు. కిటికీ తెరిచి వో మూలగా కూర్చున్నాను. సన్నగా తుంపర పడుతోంది. ప్లాట్ ఫారంమీద లైట్లు వెలిగించారు అప్పుడే గంటమోగింది. రైలు కదిలింది. నెమ్మదిగా వేగం హెచ్చసాగింది. కిటికీలోంచి బైటికి చూస్తోన్న నాకు వో పది గజాల దూరంలో వానలోంచి తడిసి పరిగెత్తుకుంటూ వొస్తోన్న బూటు పాలీషు కుర్రాడు కనిపించాడు నా వైపుకి వొస్తున్నట్లున్నాడు. చిల్లర యివ్వాలన్న ఆతురత గావును! రావొద్దని చేయివూపాను. కాని వాడికది అర్థమయినట్లు లేదు నా దగ్గరకివొచ్చి నా గుప్పెట్లో చేయి వుంచాడు. ఆతురతగా అందుకున్నాను నేను. హెచ్చిన రైలు గమనంలో నా చేతులు విడిపోయినాయి. గుప్పిట తెరచి చూశాను క్రొత్తరూపాయినోటు! నేను యిచ్చినది.

'చిల్లర దొరకలేదు బాబూ. ఈసారి ఎప్పుడేన్నా వొచ్చినపుడు యిద్దురుగానీ.' అంటోన్న వాడిమాటలు గాలి హోరులో కలిసిపోయినా, నా గుండెలో మాత్రం బిగ్గరగా ధ్వనించాయి. ఏదో భరించలేని వెలితి తోచినట్లయింది నా మనసుకి. ఆ బూటు పాలీషు కుర్రాడు. అమాయకత్వం తొణికిసలాడే వాడికళ్లు- స్థిరపడ్డ ఆ చీకట్లోంచి నన్ను పలకరిస్తున్నట్లే అనిపించింది. రైలుమాత్రం ఏదో గమ్యం చేరుకోవాలన్న తహతహలో ముందుకి దూసుకుని వెడుతోంది

ఆ తరవాత చాలాసార్లు ఆవూరువొచ్చాను, ఏవో పనులమీద వొచ్చినప్పుడల్లా ఆ బూట్ పాలీషు కుర్రాడికోసం స్టేషన్ లో వెదుకుతూ వుంటాను. వాణ్ణి కలుసుకుని వాడికో అయిదు రూపాయల నోటు యిచ్చి వాడి కళ్ళల్లో వెలిగే ఆనందాన్ని గమనించాలని ఆశపడుతో వొచ్చాను. కాని వాడు ఏమైనాడో తిరిగి నాకు కనబడలేదు.

—

## ముద్దాయి

(12 వ పేజి తరువాయి)

టైఫాయిడ్ తో తీసుకుచచ్చాడు ధర్మాసుపత్రివారు కరుణించి ఇచ్చే ఎర్రనీళ్లు తాగలేక గతిలేక గుమాస్తాగా చేరానో వ్యాపారిగ్గర. దొంగలెక్కలు వ్రాయటం చేతకాలేదని ఉద్వాసన చెప్పాడు. ఇంట్లో వస్తులు చూడలేక ఆయన్నే ఆశ్రయిద్దామని పోయాను. కసరికొట్టాడు. 'రాజా హరిచంన్దర్ వారికి మళ్ళీ మేంకావాలి వచ్చినాడ్ అన్నాడు.' నాపేరు గంగరాజు రాజా హరిశ్చందర్ కాలి గోరికైనా పోలనన్నాను. రెచ్చిపోయాడు. నేను కాళ్ళు పట్టుకున్నాను. 'ఈ మాటు మీరేం చెబితే అది చేస్తానన్నాను.'

'అయితే మన్నిని సంసాగలవ్' అన్నాడు

'ఆ' అన్నాను.

పదివేలకి చెక్కిచ్చి భలాగా వాళ్ళని చంపమన్నాడు. తన పేరు బైటికివస్తే చెక్కుచెల్లకుండా చేస్తానన్నాడు. చెక్కు బ్యాంకులో నాభార్యపేర జమచేసి ఆయన చెప్పిన పని కాస్తా చేసేసాను.'

కోర్టువారు అన్నానికి లేచారు వారితో బాటు జోరా అనుకుంటూ ఎవరిమటుకు వాళ్ళు వాళ్ళతోవన పడ్డారు.

—


## కృష్ణాజిల్లా అఫీషియల్ రిసీవరు ఆఫీసు

మచిలీపట్నం

I. P. 1/65 Gudivada

Sub Court File

మద్ది శ్రీనివాసరావు - పిటీషనరు/(డెటరు)

పై నెంబరు పిటీషనరు/డెటరు తాలూకు Cloth Stock అనగా, చీరెలు, ట్వైన్ సిల్కులు, కోటింగులు, షర్టింగులు వగైరాలున్నూ సైకెల్ రిక్షా, Monac రేడియో ఒకటిన్నీ, ఉషా టేబిల్ ఫాన్, వగైరా వరాస్తులు కృష్ణాజిల్లా అఫీషియల్ రిసీవరు గారి ఆఫీసులో ది. 23-3-1965 వ తేదీ సాయంత్రం 2 గం॥ల లగాయతూ బహిరంగముగా వేలం వేయబడును. క్రెడిటర్లు వేలము గో పాడుకొనవచ్చును. పాటు సరుకులు పూర్తి వివరములు మా ఆఫీసులో ముందుగా తెలుసుకొన వచ్చును.

షరతులు :- పాట కొట్టివేసిన వెంటనే యావత్తు మొత్తము చెల్లించి సరుకులు తీసుకొని వెళ్ళవలెను.

(సం) పి. ఆదిశేషావతారం,
కృష్ణాజిల్లా అఫీషియల్ రిసీవరు

Appointed as intrem receiver in I 1/ 

మచిలీపట్నం
ది 11-2-64